సంక్షేమ పథకాల అమలుతోనే అభివృద్ధి


కోడూరుపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నక్కా గాంధీ తదితరులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పేద ప్రజల జీవన స్థితి గతులు మార్చటమే అసలైన అభివృద్ధిగా భావించి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నారని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షుడు నక్కా గాంధీ అన్నారు. బాపులపాడు మండలం కోడూరుపాడులోని గ్రామ సచి వాలయం ప్రాంగణంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్య క్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ అర్నేపల్లి సబిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి అవిర్నేని శేషగిరిరావు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా వివిధ పథ కాల లబ్ధిదారులకు రూ.30.24 కోట్లు మేర నగదు పంపిణీ జరిగిందని వివరించారు. వైస్ ఎంపీపీ చందు రమాదేవి, చందు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తికి జైలు

ఉంగుటూరు: రోడ్డు ప్రమాదం కేసులో ఓ వ్యక్తికి గన్నవరం 12వ అదనపు మెట్రోపా లిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సంవత్సరం జైలు, రూ.2500 జరిమానా విధించినట్లు ఎస్ఐ జి.రాజు తెలిపారు. శంభంగి లక్ష్మణరావు 2019 ఏప్రిల్ 25న తన భార్యతో కలసి మోపెడ్‌పై సత్యవోలు నుంచి తేలప్రోలు మీదుగా ఉంగుటూరు వస్తుండగా ఉం గుటూరు మలుపు వద్ద కొమ్మూరి గోపి సిమెంటులోడు లారీతో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో లక్ష్మణరావు ఘటనా స్థలంలోనే మృతి చెందగా భార్య గాయపడింది. ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గన్న వరం 12వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో వాదోపవాదనలు జరిగిన తరువాత నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిరీష లారీ డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు.

తరగతి గదుల్లో సాంకేతిక విప్లవం

- 2023-24 విద్యాసంవత్సరానికి ట్యాబ్‌లు సిద్ధం
- నేడు తొలి విడతగా విద్యార్థులకు అందజేత
- పామర్రులో లాంఛనంగా ప్రారంభం
- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు


ట్యాబ్‌లను అందజేస్తున్న అధికారులు(ఫైల్)

కంకిపాడు: విద్యార్థి దశ నుంచే సాంకేతిక పరి జ్ఞానం అందేలా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులు నైపుణ్యాలను సొంతం చేసుకునేలా విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తోంది. జిల్లాలో ఈనెల 21న ట్యాబ్‌ల పంపిణీ జరగనుంది. ఈ ఏడాది కృష్ణా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 12131 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరికి తొలి విడతలో 6991 ట్యాబ్‌లను అందించేం దుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. ఇంకా 5140 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందాల్సి ఉంది. మలి విడతలో మిగిలిన విద్యార్థులకు ట్యాబ్‌లను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గతేడాది 12606 ట్యాబ్‌లు పంపిణీ....

గత విద్యాసంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదువుతున్న 12606 మంది విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లను అందించింది. 2283 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను సర ఫరా చేసింది. ట్యాబ్‌ల ద్వారా బోధన, ట్యాబ్‌ల వినియోగంపై ఉపాధ్యాయులకు క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చారు. ఎనిమిదో తరగతి పాఠ్యాంశాలతో పాటు ఇంటర్మీడియెట్ పాఠ్యాంశాలు, అందుకు అవసరమైన కంటెంట్‌ను పొందుపర్చినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

నేడు పామర్రులో జిల్లా స్థాయి కార్యక్రమం

జిల్లా స్థాయిలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం పామర్రు జెడ్పీ పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేశారు. సీఎం వైఎస్ జగన్ ట్యాబ్‌లను లాంఛనంగా అందించిన తరువాత జిల్లా స్థాయిలో పంపిణీ ప్రారంభించేందుకు అధి కారులు సన్నాహాలు చేశారు. జిల్లా కలెక్టర్ పి.రా జాబాబు, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి హాజరు కానున్నట్లు డీఈఓ తాహెరా సుల్తానా తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

రామవరప్పాడు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు సువ ర్ణరాజు అన్నారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు సచివాలయం-3లో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ బోర్డు క్యాలెండరు, పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ నాయ కులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సువ ర్ణరాజు మాట్లాడుతూ గ్రామంలోని సచివాలయం -3 పరిధిలో నాలుగున్నరేళ్లలో సుమారు రూ.46 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. గ్రామంలో 3 సచివా లయాల్లో కలిపి సుమారు రూ.118 కోట్లను పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించార న్నారు. అనంతరం సీఎం జగన్ పుట్టినరోజు సంద ర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వ రరావు, సచివాలయాల మండల కన్వీనర్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు దూరు రత్నం, పైలా లక్ష్మి, వార్డు సభ్యులు పిన్నిబోయిన రవికు మార్, లంకా శ్రీను, కరుణాకర్ రాయ్ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.64,575 స్వాహా

పెనమలూరు: సైబర్ నేరగాళ్లు ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి రూ.64,575 సొమ్ము స్వాహా చేసిన ఘటనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు వినాయక్‌నగర్‌కు చెందిన పాములపాటి మల్లికార్జున చెన్నైలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌గా పని చేస్తాడు. అతను ప్రస్తుతం వర్క్ ఫ్రం హోం చేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం అతని ఫోన్ నంబర్‌కు యాక్సిస్ బ్యాంక్ నుంచి వచ్చినట్లు ఒక లింక్ వచ్చింది. ఆ లింక్ ఓపెన్ చేయగా ఓటీపీ రావటంతో దానిని ఎంటర్ చేశాడు. కొద్ది క్షణాల్లో అతని బ్యాంకు ఖాతా నుం చి రూ.64,575 సొమ్ము విత్ డ్రా అయింది.ఈ ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

గుణదల మాత శతాబ్ది ఉత్సవాలు

గన్నవరం: గుణదల మేరీ మాత పుణ్య క్షేత్రం శతా బ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మేరీ మాత తేరు ఊరేగింపు ఈ నెల 22న గన్నవరం చేరుకుం టుందని స్థానిక బాలయేసు దేవాలయ విచారణ కర్తలు ఫాదర్ పసల థామస్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాల తేరు ఊరేగింపు శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం విచారణ పరిధిలోని నాగవరప్పాడుకు చేరుకుంటుం దన్నారు. మధ్యాహ్నం 1.30కు దావాజిగూడెం, 2.30కు అల్లాపురం, 3.30 గంటలకు వీఎన్ పురం లో ఊరేగింపు జరుగుతుందన్నారు. సాయంత్రం 4.30 గంటలకు గన్నవరం పట్టణంలో తేరు ఊరే గింపు, 6.30 గంటలకు బాలయేసు చర్చిలో జప మాల, దివ్యబలిపూజ జరుగుతుందని చెప్పారు.

పంట నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం

గన్నవరంరూరల్: పంట నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందించటం ప్రభుత్వ బాధ్యత అని ఎంఏవో ఎన్ఎల్ తేజశ్వి చెప్పారు. ముస్తాబాద రైతు భరోసా కేంద్రంలో బుధవారం మిచాంగ్ తుపానుకు పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసి వాటిని సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించారు. తేజశ్వి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీలోగా రైతులు మార్పులు సూచిస్తే మరోసారి పరిశీలించి సవరణ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వీఏఏ లక్ష్మణరావు, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఈవీఎంల వినియోగంపై అవగాహన

హనుమాన్‌జంక్షన్ రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాపులపాడు మండలం వీరవల్లి, బండారుగూడెంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) వినియోగంపై బుధవారం రెవెన్యూ అధికారులు ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేష్, వీఆర్వో శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్యామలరావు, వైఎస్సార్ సీపీ నాయ కులు గూడవల్లి రత్న సుధాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వీఆర్ సిద్ధార్థ విద్యార్థికి ట్రిపుల్ జంప్‌లో బంగారు పతకం



పెనమలూరు: కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి ట్రిపుల్ జంప్‌లో బంగారు పతకం సాధించాడు. ఈ నెల 16,17 తేదీల్లో జేఎన్‌టీయూ ఇంటర్ కాలేజీ అథ్లెటిక్స్ పోటీలు సూరంపల్లి ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో జరిగాయి. కానూరు వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి ఎం.లోకేష్ ట్రిపుల్ జంప్‌లో బంగారు పతకం, లాంగ్ జంప్‌లో రజత పతకం గెలిచాడని ఫిజికల్ డైరెక్టర్ పోతిన రఘు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కాలే జీలో ప్రిన్సిపాల్ ఏవీ రత్నప్రసాద్ లోకేష్‌కు అభినం దనలు తెలిపారు.

ప్రతిభావంతులకు 'మానవత' ప్రోత్సాహకాలు



హనుమాన్‌జంక్షన్ రూరల్: కానుమోలు జెడ్పీ హైస్కూల్‌లో 2022-23 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అభినందించారు. వీరికి నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటే శ్వరరావు, హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్ష, కార్యద ర్శులు కూరెళ్ల సుబ్బాచారి, కళ్లేపల్లి నారాయణ రావు, సభ్యులు పాల్గొన్నారు.

జంక్షన్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

హనుమాన్‌జంక్షన్‌రూరల్: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేసే లక్ష్యంతోనే విక సిత్ భారత్ సంకల్ప యాత్ర పేరు నిర్వహిస్తున్నట్లు బాపులపాడు ఎంపీడీవో కె.జోగేశ్వరరావు తెలి పారు. స్థానిక మహాత్మగాంధీ నగర్‌లోని గ్రామ సచివాలయం-3 ప్రాంగణంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గూర్చి వివరించేందుకు ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధికా రులు ఆవిష్కరించారు. తహసీల్దార్ సునీల్‌బాబు, డీటీ కె.వెంకట రమణ, సర్పంచ్ సరిపల్లి కమ లాబాయి, ఏఓ భవాని, పీహెచ్‌సీ వైద్యాధికారి మంజూష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగం తగ్గించాలి

పెనమలూరు: శక్తి ఆదాలో అందరు తమ వంతు కృషి చేయాలని ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ విశ్రాం త ఎస్ఈ కేవీ రామారావు అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ కార్య క్రమంలో భాగంగా బుధవారం సేవ్ ఎనర్జీ, సేవ్ వరల్డ్ అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. విద్యుత్ వినియోగంలో ప్రతి ఒక్కరూ అవసరాల మేరకు విద్యుత్ వినియోగం చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పొదుపు పాటిం చాలని సూచించారు.

వైద్య రంగంలో ఆధునిక టెక్నాలజీ

పెనమలూరు: వైద్య రంగంలో ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని హైదరాబాద్ ఐఐటీ మైక్రో నానో సిస్టమ్ లేబరేటరీ ప్రొఫెసర్ ప్రేమ్ పాల్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరిం గ్ కాలేజీ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ది నెక్స్ జనరేషన్ వీఎల్ఎస్ఐ అండ్ ఎంఈఎంఎస్ డివైజస్ ఇన్ మెడిసెన్ అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. మైక్రో ఎలక్ట్రానిక్ మెకానికల్ సిస్టమ్ (ఎంఎంఈఎ స్), వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేటెడ్ సర్వీస్(వీఎల్ఎ స్ఐ) డివైజ్‌లతో వైద్య రంగంలో వినూత్న సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్, హెచ్‌వోడీ డి.వెంకట్రావు, డీన్ ఎంవీఎస్.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల విరాళం

బుద్ధవరం(గన్నవరం): మండలంలోని బుద్ధవరం శివారు రాజీవ్‌నగర్ కాలనీలోని శ్రీవిజయదు ర్గాదేవి(సంతానలక్ష్మి) ఆలయ ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరించిన దాతలకు ఆలయ నూతన కమిటీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది. తేలప్రోలుకు చెందిన వింత శ్రీనివాసరెడ్డి(వాసు), వై.వెంకట్రావు విరాళంతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, గూడవల్లి నాగేశ్వరరావు విరాళంతో శిఖర ప్రతిష్ఠ జరిపినట్లు చెప్పారు. కుప్పాల శ్రీనివాసరావు, దుర్గా దంపతుల సౌజ న్యంతో మూడు వేల మందికి అన్నసంతర్పణ జరిపినట్లు తెలిపారు. ఇంకా ఆలయ అభివృద్ధికి మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య సహాయ సహకారాలు అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతి ఇంటికీ ట్యాప్ కనెక్షన్

నున్న(విజయవాడరూరల్): రాష్ట్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకంలో బోడపాడు, సుగాలీ కాలనీలకు నీరు సరఫరా చేసేందుకు రూ.38లక్ష లను మంజూరుచేసింది. ఆ గ్రాంటుతో పైపులైను నిర్మాణం పనులు జరుగుతున్నాయి.ఇవి నిర్మిస్తే 24 గంటలూ నీటి సరఫరా ఒక్కో మనిషికి 25 లీటర్ల చొప్పున నీరు అందచేయడంతో పాటు ప్రతి ఇంటికీ ట్యాప్ కనెక్షన్ ఇస్తారని గ్రామీణ నీటి సర ఫరా విభాగం ఏఈ శ్వేత తెలియజేశారు.

ఉంగుటూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ


ఉంగుటూరు: మండల కేంద్రంలోని ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో గత ఏడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు, నేరాలు, దొంగతనాలు తగ్గాయని గన్నవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్య తెలిపారు. ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు రికా ర్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, నేరాలు తగ్గడంతో పాటు సొమ్ము రికవరీ శాతం పెరిగిందని అన్నారు. ఈ ఏడాది మొత్తం 222 కేసులు నమోదయ్యాయని, 2022తో పోల్చితే నేరాలు తగ్గాయని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గన్నవరం సీఐ కనకా రావు, ఉంగుటూరు ఎస్ఐ జి.రాజు పాల్గొన్నారు.

ఇంటర్ పాలిటెక్నిక్ అథ్లెటిక్స్ పోటీల్లో వికాస్ విద్యార్థుల ప్రతిభ


విజేతలతో వికాస్ విద్యాసంస్థల చైర్మన్ సత్యనారాయణరెడ్డి

నున్న(విజయవాడరూరల్): విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 18,19 తేదీల్లో నిర్వహిం చిన ఇంటర్ పాలిటెక్నిక్ రీజినల్ టోర్నమెంట్‌లో వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు అథ్లెటిక్ పోటీలలో విజ యాలు సాధించారు. జె.శ్రీనివాసులు 800 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం, 1500 మీటర్ల పరుగు పందెం లో మూడవ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో కె.శ్రీనివాసులు మూడవ స్థానం, 1600 మీటర్ల రిలేలో ఎం.రవీంద్రబాబు, జి.రాంబాబు, ఎం.జగదీష్, పి.ప్ర శాంత్ రెండవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, కరస్పాండెంట్ ఎస్.సత్యనా రాయణరెడ్డి విజేతలను అభినందించారు. కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ కీర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కానూరులో పేద మహిళలకు చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత కర్రా ఆదిశేషారావు

పెనమలూరు: కానూరులో పేద మహిళలకు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కర్రా ఆదిశేషారావు చీరలు పంపిణీ చేశారు. కానూరు అంబేడ్కర్‌నగర్‌లో బుధ వారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఫేత్ లైఫ్ చర్చిలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిశేషారావు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క్రీస్తు బోధకులు జోసెఫ్‌కుమార్, సాల్మన్‌రాజు, పాల్‌రాజు,సత్యప్రకాష్, మోజెస్ రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థనలు చేశారు.

పెనమలూరులో 2342 ఎకరాల్లో పంట నష్టం

సచివాలయాల్లో జాబితాల ప్రకటన

పెనమలూరు: పెనమలూరు మండలంలో పంట నష్టం వివరాలను అధికారులు బుధవారం ప్రకటించారు. ఇటీ వల వచ్చిన తుపాను, భారీ వర్షం ఈదురు గాలుల కారణంగా వరి పంట దెబ్బతింది. దీనిపై ప్రభుత్వం పం ట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వటానికి ఎన్యూమరేషన్ చేయాలని ఆదేశించింది. దీంతో వ్యవసా యశాఖ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ఎన్యూ మరేషన్ చేశారు. మండల పరిధిలో 33 శాతానికి పైగా పంట నష్టం 2342 ఎకరాల్లో జరిగినట్లు గుర్తించారు. 2269 మంది రైతులు ఇన్‌పుట్ సబ్సిడీకి అర్హులని ప్రక టించారు. ప్రభుత్వం హెక్టార్‌కు రూ.17 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకటించటంతో పంట నష్టం, రైతుల వివరాలు సచివాలయాల్లో ప్రకటించారు. సోషల్ ఆడిట్‌లో భాగం గా ఈ నెల 22 నాటికి రైతుల జాబితాలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఏఓ కన కమేడల శైలజ తెలిపారు.







సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పెనమలూరు డివిజన్
90105 77706 (ఉయ్యూరు)
99122 20539 (పెనమలూరు)
90102 10382 (గన్నవరం)
Office mail : sakshiads@gmail.com









